చదవాలి.. ఆడాలి

మాట్లాడుతున్న డి.డి. మణెమ్మ

పాల్వంచ రూరల్, మార్చి 26: విద్యార్థులు చదువుతోపాటు ఆటల్లోనూ రాణించాలని ఐటీడీఏ డిప్యూటీ డైరెక్టర్ మణెమ్మ కోరారు. మండలంలోని కిన్నెరసాని క్రీడా పాఠశాల ఐదవ తరగతిలో ప్రవేశానికి బుధవారం బ్యాటరీ టెస్టును పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. విద్యార్థులతో ఆమె మాట్లాడుతూ.. ఆటల ద్వారా శారీరక-మానసిక ఆరోగ్యం బాగుంటుందని అన్నారు. ఆటల ద్వారా మానసిక ఉల్లాసం కలుగుతుందని, ఏకాగ్రత ఏర్పడుతుందని చెప్పారు. ''బాగా చదవాలంటే.. బాగా ఆడాలి'' అన్నారు. ఈ క్రీడా పాఠశాలలో 80 ఖాళీలకుగాను ఎంపిక కోసం 110 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఏటీడీవో చంద్రమోహన్, స్పెషల్ ఆఫీసర్ మధుకర్, స్పోర్ట్స్ ఆఫీసర్ గోపాల్‌రావు, క్రీడా ఉపాధ్యాయులు వెంకటనారాయణ, రాంబాబు, నాగేశ్వరరావు, బాల సుబ్రహ్మణ్యం, నగేష్, శంకర్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

అప్‌గ్రేడెడ్ టీచర్లకు పూర్తి వేతనం ఇవ్వాలి

మానవ హారం నిర్వహిస్తున్న అంగన్‌వాడీ టీచర్లు

ఇల్లెందు, మార్చి 26: అంగన్‌వాడీ మెయిన్ టీచర్లుగా ఉద్యోగోన్నతి పొందిన మినీ టీచర్లకు తదనుగుణంగా పూర్తి వేతనం ఇవ్వాలని సీఐటీయూ జిల్లా నాయకుడు అబ్దుల్ నబి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీ మెయిన్-మినీ టీచర్లు బుధవారం బుధవారం అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో ఇల్లెందులో ర్యాలీ, కూరగాయల మార్కెట్ వద్ద మానవహారం నిర్వహించారు. నబి మాట్లాడుతూ.. ఉద్యోగోన్నతి తర్వాత కూడా కొత్త వేతనాలు ఇవ్వకపోవడం సరికాదని అన్నారు. ఇప్పటికైనా ఇవ్వకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. నాయకులు ఈసం వెంకటమ్మ, సుల్తానా, ఆలేటి సంధ్య, అరుణ, పార్వతి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

ఇసుక లారీలు, టిప్పర్లు రోడ్లపై నిలపొద్దు

చెక్‌పోస్టులను తనిఖీ చేసిన డీఎస్పీ రవీందర్‌రెడ్డి

సూచనలు చేస్తున్న డీఎస్పీ రవీందర్‌రెడ్డి

మణుగూరు/పినపాక, మార్చి 26: ప్రధాన రహదారిపై ఇసుక లారీలు, బొగ్గు టిప్పర్లు నిలిపివేయడం వల్ల వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, రోడ్లపై నిలిపివేయకుండా చూడాలని మణుగూరు డీఎస్పీ రవీందర్‌రెడ్డి సిబ్బందిని ఆదేశించారు. బుధవారం బీటీపీఎస్, పినపాక, ఏడూళ్ల బయ్యారం చెక్ పోస్టులను ఆయన సందర్శించి భద్రతా నియమాలు పాటించాలని స్పష్టం చేశారు. చెక్‌పోస్టుల్లో నిత్యం లారీలను తనిఖీ చేస్తూ అక్రమ ఇసుకను అరికట్టాలని బీటీపీఎస్ అధికారులు, ఏడూళ్ల బయ్యారం ఎస్సై రాజ్‌కుమార్‌కు సూచించారు. ఆయన వెంట ఏడూళ్ల బయ్యారం సీఐ వెంకటేశ్వరరావు ఉన్నారు.

విద్యార్థులు చెడుఅలవాట్లకు బానిస కావొద్దు

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎస్సై మేడా ప్రసాద్

మణుగూరు టౌన్, మార్చి 26: విద్యార్థులు చెడు అలవాట్లకు బానిసలై తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని మణుగూరు ఎస్సై మేడా ప్రసాద్ అన్నారు. మణుగూరు పాలిటెక్నిక్ కాలేజీలో విద్యార్థులకు మాదకద్రవ్యాల నిర్మూలనపై బుధవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి ఒక్కరూ చదువుపై దృష్టి సారించి మంచి ఉత్తీర్ణత సాధించాలని, చెడు వ్యసనాలకు బానిసలయ్యే వారి గురించి, వారి జీవన స్థితిగతుల గురించి వివరించారు. ఎవరైనా గంజాయి, గుట్కా, మట్కాలకు బానిసలైనా, ప్రోత్సహించినట్లు తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

అసలే ఎండలు.. ఉక్కపోత.. విద్యుత్ కోత

బ్యాంక్ ముందు కూర్చున్న వినియోగదారులు

అశ్వారావుపేట రూరల్, మార్చి 26: ఇది అసలే ఎండాకాలం. సూర్యుడు భగభగ మండుతున్నాడు. లోపల ఉందామంటే ఉక్కపోత. బయటకు వెళ్దామంటే మండుటెండ. మండలంలోని వినాయకపురం గ్రామంలోగల యూనియన్ బ్యాంక్ వద్దకు బుధవారం ఉదయం వచ్చిన వినియోగదారులకు ఎదురైన అవస్థలు ఇవి. రెడ్డిగూడెం, తిరుమలకుంట, దురదపాడు, మొద్దులమాడ, నందిపాడు, గుమ్మడవల్లి, గాండ్లగూడెం తదితర సుదూర ప్రాంతాల నుంచి బ్యాంక్ ఖాతాదారులకు వివిధ పనుల కోసం బుధవారం యూనియన్ బ్యాంక్ వద్దకు వచ్చారు. అప్పటికే (ఉదయం 9.00 గంటలకు) విద్యుత్ లైన్ల మరమ్మతుల కారణంగా ఆ శాఖ అధికారులు సరఫరా నిలిపివేశారు. దీంతో బ్యాంక్ ఆన్‌లైన్ సేవలు నిలిచిపోయాయి. సుదూర ప్రాంతం నుంచి వచ్చిన ఖాతాదారుల ప్రయాణ బడలిక.. తమ పనులేవీ కావడం లేదన్న అసహనం.. బ్యాంక్ లోపల ఉక్కపోత.. ఇవన్నీ కలిసి వారిలో కొందరికి తీవ్ర కోపాన్ని తెప్పించాయి. బ్యాంక్ అధికారులతో వాగ్వివాదానికి దిగారు. చేసేదేమీ లేకపోవడంతో బ్యాంక్ ముందు నేలపై కూలబడ్డారు. కనీసం గంటపాటైనా విద్యుత్ సరఫరా చేయాలని అడిగేందుకు విద్యుత్ ఏఈకి బ్యాంక్ మేనేజర్ ఫోన్ చేసేందుకు ప్రయత్నించారు. సిగ్నల్స్ లోపంతో ఫోన్ కలవలేదు. ఇలాంటి పరిస్థితుల్లో బ్యాంక్‌లో జనరేటర్/ఇన్వర్టర్లు ఉండే బాగుండేదని, వీటిని ఎందుకు సిద్ధం చేసుకోలేదోనని కొందరు వినియోగదారులు చర్చించుకోవడం కనిపించింది.

మాదకద్రవ్యాలకు, బెట్టింగులకు దూరంగా ఉండాలి

స్నిఫర్ డాగ్‌తో తనిఖీ చేస్తున్న డీఎస్పీ చంద్రభాను, సీఐ సురేష్

టేకులపల్లి, మార్చి 26: మాదకద్రవ్యాలకు, ఆన్‌లైన్ బెట్టింగులకు అందరూ దూరంగా ఉండాలని ఇల్లెందు డీఎస్పీ చంద్రభాను అన్నారు. కమ్యూనిటీ కాంటాక్ట్‌లో భాగంగా మండలంలోని గోలియా తండా పంచాయతీ బీ-కాలనీ తండాలో బుధవారం ఉదయం స్నిఫర్ డాగ్‌తో ఇంటింటినీ తనిఖీ చేశారు. ఎలాంటి ధ్రువ పత్రాలు లేని 36 ద్విచక్ర వాహనాలు/ఆటోలను సీజ్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. గ్రామస్తులతో డీఎస్పీ మాట్లాడుతూ.. మాదకద్రవ్యాలకు, గంజాయికి అలవాటు పడిన వారు అసాంఘిక వ్యక్తులుగా/శక్తులుగా మారే ప్రమాదముందని, ఇదే జరిగితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఐపీఎల్/ఆన్‌లైన్ బెట్టింగ్‌లకు పాల్పడినా, ప్రోత్సహించినా కూడా కఠిన చర్యలు ఉంటాయని చెప్పారు. టేకులపల్లి సీఐ తాటిపాముల సురేష్, ఎస్సై పోగుల సురేష్, బోడు ఎస్సై పొడిశెట్టి శ్రీకాంత్, ఆళ్లపల్లి ఎస్సై రతీష్ తదితరులు పాల్గొన్నారు.

'బెట్టింగ్' సమాచారమిస్తే పారితోషికం..!

కొత్తగూడెం ప్రగతి మైదాన్, మార్చ్ 26: క్రికెట్ మ్యాచ్‌లపై ఎవరైనా ఆన్‌లైన్/ఆఫ్‌లైన్‌లో బెట్టింగ్ కాస్తున్నట్లుగా మీ వద్ద తగిన సమాచారం ఉందా..?! ఉన్నట్లయితే.. మీకొక 'బంపర్ ఆఫర్' తగిలినట్లే..!! అదేమిటో, ఎందుకో కొత్తగూడెం త్రీ టౌన్ ఇన్‌స్పెక్టర్ కాగితోజు శివప్రసాద్ వివరించారు. క్రికెట్ బెట్టింగులపై ఆయన బుధవారం స్థానికులు కొందరికి త్రీ టౌన్ పోలీస్ స్టేషన్‌లో అవగాహన కల్పించారు. క్రికెట్ మ్యాచ్‌లపై ఎవరైనా యాప్‌ల ద్వారాగానీ, ఆఫ్‌లైన్ ద్వారాగానీ బెట్టింగ్ కాస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఐపీఎల్ మ్యాచ్‌లు, సిరీస్‌ల పేరుతో ఎంతోమంది క్రికెట్ బెట్టింగుల్లో పెద్ద మొత్తం డబ్బు పోగొట్టుకుని అప్పులపాలై ఆత్మహత్య చేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వీటిని అడ్డుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. తమ పిల్లలు ఎలాంటి వ్యసనాలకు బానిసలవుతున్నారనే విషయాలపై తల్లిదండ్రులు దృష్టి సారించాలని కోరారు. పిల్లలకు అవసరాలకు మించి డబ్బు ఇస్తే వారు బెట్టింగుల రూపంలో ఖర్చు పెట్టే ప్రమాదముందని, అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. ''ఎవరైనా బెట్టింగులకు పాల్పడినట్లు తెలిస్తే.. వెంటనే స్థానిక పోలీస్ అధికారులకుగానీ, 100కుగానీ డయల్ చేసి సమాచారం ఇవ్వండి. ఇలా సమాచారం ఇచ్చిన వారి వివరాలను అత్యంత గోప్యంగా ఉంచడంతోపాటు తగిన పారితోషికం కూడా ఇస్తాం'' అని హామీ ఇచ్చారు.

గిరిజన ప్రాంతాల్లో సివిక్ యాక్షన్ ప్రోగాం

గిరిజన మహిళలకు పాత్రలు అందిస్తున్న బెటాలియన్ అధికారులు

దుమ్ముగూడెం/పర్ణశాల, మార్చి 26: ఛత్తీస్‌గఢ్‌లోని కిష్టారం జిల్లా సుక్మాలో 217 బెటాలియన్ సీఆర్‌పీఎఫ్ సలాటోంగ్ క్యాంప్‌లో బుధవారం సివిక్ యాక్షన్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వైద్యశిబిరం, గిరిజనులకు సామగ్రి పంపిణీని కొంటా రేంజ్ సీఆర్‌పీఎఫ్ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ సూరజ్‌పాల్ వర్మ, బెటాలియన్ కమాండెంట్ విజయశంకర్, సెకండ్ కమాండింగ్ ఆఫీసర్ అరవింద్, పి.ఆనంద్, నీర్‌సింగ్ మీన్, అసిస్టెంట్ కమాండెంట్ మన్‌దీప్ సింగ్, సంగీత్‌కుమార్ ప్రారంభించారు. వైద్యశిబిరంలో గ్రామస్తులకు వైద్యపరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. యువతకు స్టడీ మెటిరీయల్స్, హైజీన్ కిట్లు, వ్యవసాయ పరికరాలు, స్మార్ట్ టీవీ, సైకిళ్లు, దుప్పట్లు, పాత్రలు, సోలార్ లైట్లు, గడ్డపారలు, స్కూల్ యూనిఫాం, స్కూల్ బ్యాగులు, పెన్సిళ్లు అందజేశారు. కార్యక్రమంలో సీఆర్‌పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

యువత విద్య, క్రీడలపై నైపుణ్యం సాధించాలి

యువతకు వాలీబాల్ కిట్లను అందజేస్తున్న సీఐ రవీందర్

గుండాల, మార్చి 26: ఆదివాసీ యువత విద్య, క్రీడలపై నైపుణ్యం సాధిస్తూ ప్రత్యేక దృష్టి పెట్టాలని గుండాల సీఐ రవీందర్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని శంభునిగూడెం గ్రామాన్ని ఆయన ఎస్ఐ సోమేశ్వర్‌తో కలిసి సందర్శించి గ్రామంలోని యువతకు వాలీబాల్ కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడారు. ఎస్సీ, ఇల్లెందు డీఎస్పీ చంద్రభాను ఆదివాసీ యువత అభివృద్ధికి ప్రత్యేక చొరవ చూపుతున్నారని తెలిపారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ మంచి మార్గం వైపు పయనించాలన్నారు. సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉంటూ బెట్టింగ్‌లకు దూరంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

భద్రాద్రి రామయ్యకు ఘనంగా కల్యాణం

భద్రాచలం, మార్చి 26: భద్రాచలం సీతారామచంద్రస్వామి ఆలయంలో సీతారాముల కల్యాణం బుధవారం వైభవంగా నిర్వహించారు. అర్చకులు తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాతం పలికి, ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్యహోమాలు, నిత్యబలిహరణం తదితర పూజలు నిర్వహించారు. నిత్యకల్యాణంలో పాల్గొన్న జంటలకు స్వామివారి ప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు.

జడ్పీ సీఈవో పర్యటన

మధ్యాహ్న భోజనం పరిశీలిస్తున్న జడ్పీ సీఈవో

దమ్మపేట, మార్చి 26: జడ్పీ సీఈవో నాగలక్ష్మి బుధవారం మండలంలో పర్యటించారు. మండల పరిషత్, జమేదారుబంజరు పంచాయతీ కార్యాలయాలను సందర్శించారు, ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ సెంటర్, పల్లె ప్రకృతి వనం, వైకుంఠధామం, సెగ్రిగేషన్ షెడ్డు, నర్సరీలను పరిశీలించారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనం పరిశీలించారు. ఎంపీడీవో రవీందర్‌రెడ్డి, ఈజీఎస్ ఏపీవో వేముల సుధాకర్, ఎంపీవో రామారావు తదితరులు పాల్గొన్నారు.

ట్రైబల్ మ్యూజియం పోస్టర్ ఆవిష్కరణ

పోస్టర్ ఆవిష్కరిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

భద్రాచలం, మార్చి 26: భద్రాచలం ట్రైబల్ మ్యూజియం పోస్టర్‌ను హైదరాబాద్‌లోని తన కార్యాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బుధవారం ఆవిష్కరించారు. మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, శ్రీధర్‌బాబు, తుమ్మల నాగేశ్వరరావు ఆవిష్కరించి మాట్లాడారు. గిరిజన సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు ఖండాతరాలకు వ్యాపించడానికి ఐటీడీఏలో గిరిజన తెగకు సంబంధించిన ట్రైబల్ మ్యూజియం ఏర్పాటు చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. మ్యూజియం ఏర్పాటుకు ప్రత్యేక శ్రద్ధ చూపిన ఐటీడీఏ పీవో రాహుల్‌ను సీఎం ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో భద్రాచలం, పినపాక, ఇల్లెందు, సత్తుపల్లి, వైరా ఎమ్మెల్యేలు తెల్లం వెంకట్రావు, పాయం వెంకటేశ్వర్లు, కోరం కనకయ్య, మట్టా రాగమయి, రాందాస్‌నాయక్, పీవో రాహుల్, నాయకులు సాధు రమేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తల కుటుంబాలకు అండగా బీఆర్ఎస్

కార్యకర్తకు బీమా చెక్కును అందిస్తున్న రాంప్రసాద్

భద్రాచలం, మార్చి 26: కార్యకర్తలకు ఎప్పుడూ బీఆర్ఎస్ అండగా ఉంటుందని బీఆర్ఎస్ భద్రాచలం నియోజకవర్గ నాయకులు రావులపల్లి రాంప్రసాద్ అన్నారు. పట్టణంలో శాంతినగర్ కాలనీకి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త తొండవరపు అర్జున్ మృతిచెందగా బాధిత కుటుంబానికి పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి రూ.2లక్షలు మంజూరు కావడంతో ఆ బీమా చెక్కును రావులపల్లి కుటుంబసభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా రావులపల్లి మాట్లాడుతూ.. పార్టీని నమ్ముకున్న ప్రతి కార్యకర్తకు ఏ ఇబ్బంది వచ్చినా అండగా ఉంటుందని, కష్టకాలంలో పార్టీ కార్యకర్తలకు అండగా నిలుస్తుందని తెలిపారు. బీమా చెక్కు మంజూరు కోసం కృషిచేసిన ఎమ్మెల్సీ తాతా మధుకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల కన్వీనర్ ఆకోజు సునీల్‌కుమార్, మండల నాయకులు రామకృష్ణ, బీసీ సెల్ గౌరవ అధ్యక్షుడు గోసుల వెంకట శ్రీనివాస్, రేగుల నర్సింహారావు పాల్గొన్నారు.

'ఆకాశవాణి'లో బొమ్మనపల్లి విద్యార్థుల 'కదంబం'

ఆకాశవాణి కేంద్రంలో విద్యార్థులు, హెచ్ఎం జ్యోతిరాణి

టేకులపల్లి, మార్చి 26: మండలంలోని బొమ్మనపల్లి ప్రాథమిక పాఠశాలలోని 23 మంది విద్యార్థులు బుధవారం ఆకాశవాణి కొత్తగూడెం కేంద్రంలో కదంబం కార్యక్రమాన్ని నిర్వహించారు. హెచ్ఎం జ్యోతిరాణి ఆధ్వర్యంలో పాటలు పాడారు, సామెతలు వినిపించారు, కథలు చెప్పారు, నాటిక ప్రదర్శించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

CHANGE OF NAME

★I, **VATEP SATYAM** CHANGED MY NAME AS **VATTEPU SATYAM** S/O VATEP ADAM R/O H.NO. 5-40/3, SANJAY NAGAR, LAXMIDEVIPALLI, KOTHAGUDEM -507101, BHADRADRI KOTHAGUDEM DIST.TG.

Kmm

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

IN THE COURT OF THE HON'BLE PRL.JUNIOR CIVIL JUDGE AT: GODAVARIKHANI
E.A. No. 160 of 2025
In
E.P.No. 254 of 2024
In
A.R.B No. 50 of 2017
Between:-
M/s.Margadarsi Chit Fund Pvt. Ltd., Ramagundam Branch ...Award Holder
AND
Mr.V.CHANDRASHEKAR & Others ...Jdrs

NOTICE

To
Jdr No.3 Mr.Maloth Harisingh, S/o.Lalu, Qr.No.SD-286, J.K.Colony Yellandu, Badradri Kothagudem Dist.,
Take notice that the above E.P. is filed against you and others for recovery of money. Several times notices were issued to you, but you have failed to receive the same. The above E.P. is posted on 30.04.2025 for your appearance. On that day you have to appear in person or through an advocate at 10.30 a.m., before the court referred above. Otherwise the case will be decided ex-parte.
(BY ORDER OF THE COURT)
Sd/- **S.SANJAY KUMAR**
Advocate for Award-Holder
Godavarikhani

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

ఉపాధి పనుల పరిశీలన

ఉపాధి పనులను పరిశీలిస్తున్న డీపీవో

దమ్మపేట, మార్చి 26: మండలంలోని మందలపల్లి పంచాయతీలో ఉపాధి హామీ పనులను జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి బుధవారం పరిశీలించారు. ఎంపీడీవో రవీందర్‌రెడ్డి, ఎంపీవో రామారావు పాల్గొన్నారు.

వ్యూస్ పోస్టు కోసం రాత పరీక్ష

మణుగూరు టౌన్, మార్చి 26: మణుగూరు ఏరియాలో వివిధ విభాగాల్లో పనిచేస్తూ ఆఫీస్ అటెండర్‌గా చేసేందుకు ఆసక్తి, అర్హత కలిగిన అంతర్గత ఉద్యోగుల కోసం బుధవారం సీఈఆర్ క్లబ్‌లో రాత పరీక్ష జరిగింది. ఎస్‌వోటు జీఎం శ్యాంసుందర్, ఏరియా డీజీఎం రమేష్, వెంకటరావు సీల్డ్ కవర్‌లో ఉన్న ప్రశ్నాపత్రాన్ని ఓపెన్ చేసి అభ్యర్థులకు అందించారు. నాలుగు పోస్టుల కోసం 9 మంది అభ్యర్థులు హాజరుకాగా రాత పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన నలుగురు అభ్యర్థులను ఎంపిక చేశారు. పూర్తి పారదర్శకంగా జరిగిన ఈ పరీక్ష ఫలితాలను బుధవారం సాయంత్రం నోటీసు బోర్డు ద్వారా తెలియజేశారు.

వైఈసీ, జీసీఈసీ ఏర్పాటు

అశ్వారావుపేట రూరల్, మార్చి 26: మండలంలోని నారంవారిగూడెం గ్రామంలోగల పీఎం శ్రీఎంపీ యూపీఎస్‌లో బుధవారం యూత్ అండ్ ఎకో క్లబ్(వైఈసీ), గర్ల్ చైల్డ్ ఎంపవర్‌మెంట్ క్లబ్(జీసీఈసీ) ఏర్పాటయ్యాయి. వివిధ అంశాలపై రచయిత మడిపల్లి వెంకటేశ్వరావు, సాఫ్ నర్స్ వరలక్ష్మి, హెడ్ కానిస్టేబుల్ లక్ష్మిపతి అవగాహన కల్పించారు. ప్రధానోపాధ్యాయుడు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

డివైడర్‌ను ఢీకొన్న లారీ

అశ్వారావుపేట టౌన్, మార్చి 25: పట్టణంలో నిర్మాణంలోల సెంట్రల్ లైటింగ్ డివైడర్‌ను బుధవారం తెల్లవారుజామున లారీ ఢీకొంది. భద్రాచలం వైపు నుంచి అశ్వారావుపేట మీదుగా రాజమండ్రి వైపు వెళుతున్న లారీ, పట్టణ సమీపంలోని పెద్ద మిల్లు వద్ద అసంపూర్తిగా ఉన్న సెంట్రల్ డివైడన్‌ను ఢీకొంది. డ్రైవర్‌కు గాయాలయ్యాయి. లారీ కింది భాగం ధ్వంసమైంది. అసంపూర్తి డివైడర్ వద్ద ఎలాంటి హెచ్చరిక బోర్డ్ లేకపోవడంతోనే ఈ ప్రమాదం జరిగి ఉండవచ్చని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

పదోతరగతి పరీక్ష కేంద్రం సందర్శన

అశ్వారావుపేట, మార్చి 26: స్థానిక ఉన్నత పాఠశాలలోని పదోతరగతి పరీక్షా కేంద్రాన్ని బుధవారం అదనపు కలెక్టర్ డి.వేణుగోపాల్ సందర్శించారు. అక్కడి అధికారులతో, ఇన్విజిలేటర్లతో మాట్లాడారు. తహసీల్దార్ వనం కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కోర్టు ఆవరణలో చలివేంద్రం

దమ్మపేట, మార్చి 26: స్థానిక జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో చలివేంద్రాన్ని జూనియర్ సివిల్ జడ్జి బి.భవాని బుధవారం ప్రారంభించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మారం సతీష్ తదితరులు పాల్గొన్నారు.

రేపు జాబ్ మేళా

కొత్తగూడెం సింగరేణి, మార్చి 26: ఈ నెల 28న పాల్వంచ ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి శ్రీరాం ఒక ప్రకటనలో తెలిపారు. 18 నుంచి 25 సంవత్సరాల మధ్య వయసున్న వారు ఉపయోగించుకోవచ్చని పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని ఫాక్స్‌కాన్ కంపెనీకి 500 మంది, భారత్ బయోటెక్ కంపెనీకి 50 మంది సిబ్బంది అవసరముందని వివరించారు. మరిన్ని వివరాలకు హెచ్ఆర్ రాజును 960331 2002 నంబర్‌లో సంప్రదించవచ్చని సూచించారు.

ఐటీసీ అధికారులకు వినతి

బూర్గంపహాడ్, మార్చి 26: కాంట్రాక్టు కార్మికులకు స్కిల్డ్ మ్యాట్రిక్స్ అమలు చేయాలని ఐఎన్‌టీయూసీ మిత్రపక్షాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గోనె రామారావు, యారం పిచ్చిరెడ్డి అన్నారు. బుధవారం వారు ఐటీసీ హెచ్ఆర్ హెడ్ శ్యాంకి రణ్‌కు వినతిపత్రం అందజేశారు. పలు సమస్యలను ఐటీసీ అధికారుల దృష్టికి వారు తీసుకువెళ్లి పరిష్కరించాలని కోరారు.

నేడు నర్సింగ్ కాలేజ్ భవనం ప్రారంభం

కొత్తగూడెం సింగరేణి, మార్చి 26: సింగరేణి కార్పొరేట్ ప్రధాన కార్యాలయం ఆవరణలో నూతనంగా నిర్మించిన స్కూల్ ఆఫ్ నర్సింగ్ కాలేజ్ భవనాన్ని గురువారం సీఎండీ బలరాం ప్రారంభిస్తారు. డైరెక్టర్లు సత్యనారాయణ, సూర్యనారాయణ, వెంకటేశ్వర్లు పాల్గొంటారు. సింగరేణి చీఫ్ మెడికల్ ఆఫీసర్ ఒక ప్రకటనలో ఈ విషయం తెలిపారు.

సింగరేణి కార్యాలయంలో స్ట్రక్చర్ మీటింగ్

కొత్తగూడెం సింగరేణి, మార్చి 26: సింగరేణి ప్రధాన కార్యాలయంలోని వివిధ విభాగాల్లోని సమస్యలపై చర్చించేందుకు బుధవారం జీఎం (పర్సనల్) కవితానాయుడు తన చాంబర్‌లో ప్రాతినిధ్య సంఘం ఐఎన్‌టీయూసీ నాయకులతో, అధికారులతో చర్చించారు. నాయకుడు పీతాంబర రావు, ఏసీఎంవో ఉష, ఏజీఎంలు వెంకయ్య, రాజేంద్రప్రసాద్, అజయ్‌కుమార్, రాజగోపాల్ పాల్గొన్నారు.

గంజాయి నిందితుడి ఆస్తుల జప్తు

కొత్తగూడెం ప్రగతి మైదాన్, మార్చ్ 26: గంజాయి రవాణా ద్వారా ఓ వ్యక్తి సంపాదించిన ఆస్తులను జూలూరుపాడు పోలీసులు జప్తు చేశారు. ఎస్పీ రోహిత్ రాజు బుధవారం ఓ ప్రకటనలో వెల్లడించిన వివరాలు.. బూర్గంపాడు మండలం సారపాకలోని తాళ్లగొమ్మేరు కోయగూడెం పంచాయతీకి చెందిన దుగ్గెంపూడి శివశంకర్ రెడ్డి, అతడి కారు డ్రైవర్ కృష్ణార్జునరావు.. గత ఏడాది సెప్టెంబర్ 8న గంజాయి రవాణా చేస్తూ జూలూరుపాడు పోలీసులకు పట్టుబడ్డారు. ఆ ఇద్దరిపై పోలీసులు కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరిచారు. ఆ తర్వాత, లోతైన విచారణ చేపట్టారు. గంజాయి రవాణా/విక్రయం ద్వారా శివశంకర్ రెడ్డికి డబ్బు బాగానే సమకూరింది. కోయగూడెం గ్రామంలో తన తండ్రి వెంకట రెడ్డి పేరుతో ఇల్లు కట్టించాడు. తన తల్లి పేరు మీద ఇన్నోవా (ఏపీ09ఏ జడ్ 9868) కారు కొన్నాడు. హైదరాబాద్‌లోని గోకుల్ ఎక్స్ రోడ్డు కేజీహెచ్‌బీ ఎస్‌బీఐ బ్రాంచ్‌లో సేవింగ్స్ ఖాతా తెరిచాడు. అందులో లావాదేవీలు జరిపాడు. ఆ బ్యాంక్ ఉన్నతాధికారుల ద్వారా శివశంకర్ రెడ్డి ఖాతాను సీఐ ఇంద్రసేనారెడ్డి సీజ్ చేయించారు. అక్రమ స్థిరచరాస్తులను కూడా జప్తు చేయించారు. గంజాయి కేసు ప్రధాన నిందితుడిని జైలుకు పంపించడంతోపాటు అతడి బ్యాంక్ ఖాతాను సీజ్ చేయించి, ఆస్తులను జప్తు చేయించడంలో కృషి చేసిన జూలూరుపాడు సీఐ ఇంద్రసేనారెడ్డిని, కేసు విచారణలో భాగస్వాములైన సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

బీసీ గురుకులంలో వైద్య శిబిరం

టేకులపల్లి, మార్చి 26: స్థానిక బీసీ గురుకులంలో బుధవారం వైద్య శిబిరాన్ని సులానగర్ పీహెచ్‌సీ డాక్టర్ కె.దినేష్ నిర్వహించారు. ప్రిన్సిపాల్ రవీందర్‌రావు, వైద్య సిబ్బంది దేవ, రేష్మ, సులో చన, చంద్రకళ, సుజాత పాల్గొన్నారు.

డీఏవీ ఉపాధ్యాయుడికి పురస్కారం

పాల్వంచ, మార్చి 26: స్థానిక డీఏవీ పాఠశాల హిందీ ఉపాధ్యాయుడు ఎంఎస్‌వీ కృష్ణారావును అంబేద్కర్ జాతీయ ప్రతిభా పురస్కారం వరించింది. ఏప్రిల్ 13న గుంటూరు వేదికగా జరిగే కార్యక్రమంలో ఆయన ఈ పురస్కారాన్ని స్వీకరిస్తారు.

దూడలను తరల